నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
సోమవారం | జనవరి 29, 2024 | www.navatelangana.com

ఎంపీపీని కలిసిన జాన్సన్ నాయక్

నవతెలంగాణ-జన్నారం



మండల ఎంపీపీ మాదాడి సరోజన రవీందర్రావును బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జాన్సన్ నాయక్ కలిశారు. ఎంపీపీ మాదాడి సరోజన కంటి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో ఆదివారం జాన్సన్ నాయక్ ఎంపీపీ మాదాడి సరోజనను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్త రవి ముదిరాజ్ కాలు విరగడంతో అతని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ కోఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీ ఖాన్ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్ భరత్ కుమార్, సీనియర్ నాయకులు ఫజల్ ఖాన్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి

నవతెలంగాణ-జైపూర్



ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు మృతి చెందిన సంఘటన భీమారం మండలంలోని దాంపూర్‌లో చోటుచేసుకుంది. భీమారం ఎస్సై రాజవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. సిడాం సాయికిరణ్(25) ఆదివారం ట్రాక్టర్ వీల్స్ కొడుతూ ప్రమాదవశాత్తు బోల్తాపడడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడి తండ్రి చంద్రయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పాఠశాల అధ్యాయన కమిటీని నియమించాలి

- ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న



నవతెలంగాణ-జన్నారం

పాఠశాల విద్య అధ్యయనానికి నిపుణులతో కూడిన కమిటీ నియమించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పాఠశాల విద్యా స్థితిగతులు తెలుసుకొని పాఠశాల విద్య బలోపేతానికి కృషి చేయాలన్నరు. ప్రతి మండల కేంద్రంలో నర్సరీ నుంచి పదో తరగతి వరకు ప్రత్యేకంగా ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియం ఒకే పాఠశాలలో నిర్వహించడం సరికాదన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, పాఠశాల విద్య పటిష్టత కోసం ఉపాధ్యాయ సంఘాలతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలన్నారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలన్నరు. జీఓ నెంబర్ 317 బాధిత ఉపాధ్యాయులకు స్పౌజ్, ఉపాధ్యాయ దంపతులకు తమ సొంత జిల్లాలకు పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామటెంకి శ్రీనివాస్ మండల అధ్యక్షులు తుంగూరి గోపాల్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ముంజ మల్లేష్, జిల్లా నాయకులు కామెర రాజేశ్వర్ పాల్గొన్నారు.

వర్తక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-జన్నారం

జన్నారం పట్టణ వర్తక సంఘం నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రంలోని సంఘం భవనంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్తక సంఘం అధ్యక్షుడుగా వొజ్జల వామన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా జక్కు రమేష్, కోశాధికారిగా కొమురవెల్లి శివరామకృష్ణ, ఉపాధ్యక్షులుగా గోలి రవి, గుండ సుధాకర్, శీల శ్రీనివాస్, బండారు రాధాకృష్ణ, సంయుక్త కార్యదర్శులుగా గోలి చందు, వుత్తూరు అరవిందు, మల్యాల శ్రావణ్, బండారు రాజన్న, కార్యవర్గ సభ్యులుగా ఎర్ర సంపత్, దొంతుల శ్రీనివాస్, బండారు రాజు, దొంతుల గంగాధర్, కాసం శ్రీనివాస్‌లను గౌరవ అధ్యక్షుడు ఎన్నికల అధికారి మాల్యాల బాపన్న ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వొజ్జల వామన్ కుమార్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో సంఘ బాధ్యతలు అప్పచెప్పిన సభ్యులకు ఋణపడి ఉంటానని, మా నాన్న కీ.శే. వొజ్జల లచ్చన్న సంఘం కోసం ఎలా కష్టపడి పనిచేసారో నేను కూడ అలాగే సభ్యుల సహకారంతో సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు మారుతి రాజ్, కోశాధికారి గుండ సుధాకర్ పాల్గొన్నారు.

జాతీయ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడిగా నర్సింగ్



నవతెలంగాణ-నస్పూర్

జాతీయ మాల మహానాడు మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా జింజుపల్లి నర్సింగ్‌ను నియమించినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలితం శంకర్ తెలిపారు. ఆదివారం మంచిర్యాల పట్టణంలో జిల్లా అధ్యక్షుడు గజెల్ లక్ష్మి అధ్యక్షతన జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డా.అద్దంకి దయాకర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు నర్సింగ్‌ను నియమించినట్లు తెలిపారు. గతంలో విద్యార్థి యువజన ప్రజా పోరాటాలలో రాష్ట్రస్థాయిలో పనిచేసిన అనుభవం, సంఘం నిర్మాణంలో అంకిత భావంతో పని చేసిన అనుభవాలను గుర్తించి తెలంగాణ మాల మహానాడు నిర్మాణానికి వారి సేవలను తోడ్పాటు అందిస్తారని తెలిపారు. వారి నియామకం పట్ల జిల్లా మాలలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలితం శంకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి పైడిమల్ల నర్సింగ్, జిల్లా అధ్యక్షుడు గజెల్లి లక్ష్మణ్, జై భీమ్ సైనిక్ రాష్ట్ర కన్వీనర్ ఆశాది పురుషోత్తం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల నరేష్, జిల్లా సెక్రెటరీ నాగుల దుర్గయ్య జిల్లా ప్రచార కార్యదర్శి సొల్లు శ్రీనివాస్, మహేష్ సంజీవ్ పాల్గొన్నారు.

కేతేశ్వర కంకాలమ్మ ఆలయంలో ప్రముఖుల పూజలు

నవతెలంగాణ-జన్నారం

మండల కేంద్రంలోని పీర్లగుట్టపై వెలసిన శ్రీ కేతేశ్వర కంకాలమ్మ ఆలయంలో బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జాన్సన్ నాయక్, మంచిర్యాల డీసీపీ రామ్నాథ్ కేక ఏసీపీ తిరుపతిరెడ్డి, సీఐ కృష్ణ ఎస్సై పి.సతీష్‌లు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జాన్సన్ నాయక్‌ను ఏసీపీ డీసీపీకు పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ కోఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్ మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన్, భరత్‌కుమార్ ఆలయ కమిటీ చైర్మెన్ ఎమ్మార్ నరసింహారావు, వైస్ చైర్మెన్ చిలువేరు నరసయ్య, కోడి జుట్టూ రాజన్న, అంజన్న, విజయ్, అజయ్, అశోక్ పాల్గొన్నారు.

ఈ కేవైసీ పరేషన్ తప్పింది..!

- నమోదు కోసం గడువు పొడిగించిన ప్రభుత్వం
- ఫిబ్రవరి చివరి తేదీ వరకు చేసుకోవాలని సూచన
- మిగిలిపోయిన రేషన్ లబ్ధిదారులకు ఉపశమనం
- ఆధార్ నవీకరణలోనూ తప్పని ఇబ్బందులు

ఉమ్మడి జిల్లాలోని రేషన్‌కార్డుదారులకు భారీ ఊరట లభించింది. రేషన్‌కార్డులకు ఈ కేవైసీ నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం గడువు పొడిగించింది. ఫిబ్రవరి చివరి తేదీ నాటి వరకు నమోదు చేసుకునే సౌలభ్యం కలిగించింది. ఈ నెల 31వ తేదీ వరకే చివరి గడువు ఉండటంతో మిగిలిపోయిన లబ్ధిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తమకు రేషన్ కార్డు కట్ అవుతుందనే భయాందోళన చెందారు. కానీ ప్రభుత్వం ఈ కేవైసీ కోసం గడువు పొడిగించడంతో వారిలో ఆనందం వ్యక్తమవుతోంది. ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకు ఏకంగా 6.56లక్షల మంది కార్డుదారులు ఈ కేవైసీకి దూరంగా ఉండిపోయారు. ప్రస్తుతం ప్రభుత్వ నిర్ణయం వీరందరికీ ప్రయోజనం కలిగించనుంది.మరోపక్క ఆధార్ నవీకరణలోనూ జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సకాలంలో టోకెన్లు లభించక అవస్థలు పడాల్సి వస్తోంది. కానీ ప్రభుత్వం మరో నెల రోజుల పాటు ఈ కేవైసీకి అవకాశం ఇవ్వడంతో కార్డుదారులకు ఉపశమనం లభిస్తోంది.



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

బోగస్ రేషన్‌కార్డుల ఏరివేతతో పాటు మరణించిన..శాశ్వతంగా వలసవెళ్లిన వారి పేర్లు తొలగించాలనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం రేషన్‌కు ఈకేవైసీ తప్పనిసరి చేయించుకోవాలని షరతు విధించింది. రేషన్ కార్డులకు ఆధార్, వేలిముద్రలు అనుసంధానం చేసుకోవాలని సూచించింది. ఈ ప్రక్రియను ఎక్కడికక్కడ రేషన్ డీలర్ల ద్వారా ఈ క్రతువు పూర్తిచేసుకోవాలని స్పష్టం చేసింది. గతేడాది సెప్టెంబర్‌లో ప్రారంభించగా.. ఈ నెలాఖరు వరకు గడువు విధించింది. కానీ ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో 75శాతం వరకు మాత్రమే పూర్తికావడం.. మిగిలిన వారు అనేక మంది ఉండటంతో ప్రభుత్వం గడువు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. రేషన్ దుకాణాలతో పాటు ఆధార్ నవీకరణ కేంద్రాల్లోనూ జనాలు రోజువారీగా బారులు తీరి కనిపిస్తున్నారు. ఈ పరిణామాలను గమనించిన ప్రభుత్వం గడువు పొడిగిస్తూ నిర్ణయం తీసుకోవడం లక్షలాది మంది కార్డుదారులకు ఉపశమనం కలిగించింది. అపడేషన్ చేయించుకోకుంటే రేషన్ కట్ అవుతుందనే ఆందోళన నుంచి కొంత ఊరట లభించనుంది.

మరో 6.56లక్షల మంది దూరం..!

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 7,59,228 రేషన్‌కార్డులుండగా అందులో మొత్తం 23,81,218 మంది సభ్యులున్నారు. ఇప్పటి వరకు 17,24,511 మంది కార్డుదారులు ఈ కేవైసీ వివరాలను ఆయా డీలర్ల ద్వారా నమోదు చేసుకున్నారు. మరో 6,56,706 మంది ఇంకా నమోదు చేయించుకోవాల్సి ఉంది. మిగిలిపోయిన వారిలో ఆదిలాబాద్ జిల్లాలో 1,64,048మంది, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 1,43,432మంది, నిర్మల్‌లో 1,52,557మంది, మంచిర్యాల జిల్లాలో 1,96,669 మంది ఇంకా అప్‌డేషన్ చేయించుకోవాల్సి ఉంది. ఇలాంటి వారిలో ఎక్కువగా వృద్ధులు, చిన్నారులే అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోపక్క ఈ కేవైసీ పూర్తిస్థాయిలో కాకపోవడానికి ఆధార్ నవీకరణ కూడా ఓ కారణమని తెలుస్తోంది. అనేక మందికి ఆధార్ అప్డేషన్ లేకపోవడంతో ఈ కేవైసీ ప్రక్రియకు ఆటంకం కలుగుతోంది. కొంత మందికి వేలిముద్రలు, ఐరిస్ వివరాలు రాకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కేంద్రప్రభుత్వం గడువు పొడిగించడంతో అనేక మందికి ప్రయోజనం కలుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

సర్కారు బడుల్లో గుణాత్మక విద్యను అందించాలి

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్



నవతెలంగాణ-నస్పూర్

ప్రభుత్వ పాఠశాలలు గుణాత్మక విద్యను అందించాలని మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశానికి అదనపు కలెక్టర్ బి.రాహుల్, ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించి మంచి ఫలితాల సాధన దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అంగన్‌వాడీ, విద్య, వైద్య రంగాలలో అభివృద్ధి సాధించే దిశగా ప్రతి 15 రోజులకు సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చి అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. విద్యా వాలంటీర్లు, పారిశుధ్య సిబ్బంది, అదనపు సిబ్బంది నియామకంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని, పారిశుధ్య చర్యల నిమిత్తం గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాల నుంచి సర్దుబాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో బియ్యం, సరుకులు సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిధిలో సమస్యల పరిష్కారానికి అవకాశం ఉన్న అంశాలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట, దండేపల్లి మండల విద్యాధికారి నరేందర్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల సంఘం నాయకులు హన్మండ్లు, ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, నగునూరి అర్చన, రాజేష్, కందుల తిరుపతి పాల్గొన్నారు.



భయాన్ని తొలగించేందుకే టాలెంట్ పరీక్ష

- టీఏవీఎస్ ఆధ్వర్యంలో టాలెంట్ పరీక్షకు విశేష స్పందన
- మాజీ మంత్రి హాజరు.. ప్రశ్నాపత్రాల విడుదల



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించేల టాలెంట్ టెస్టు నిర్వహించడం అభినందనీయమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం(టీఏవీఎస్) ఆధ్వర్యంలో ఆదివారం మావలలోని నలంద కళాశాలలో టాలెంట్ టెస్టును నిర్వహించారు. ఈ టెస్ట్‌కు విశేష స్పందన రాగా దాదాపు వెయ్యి మందికి పైగా విద్యార్థులు హాజరై పరీక్ష రాశారు. ఈ టాలెంట్ టెస్ట్‌కు జోగు రామన్న ముఖ్య అతిథిగా హాజరై ప్రశ్నపత్రాలను టీఏవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పూసం సచిన్, నలంద కళాశాల యజమాన్యంతో కలిసి విడుదల చేశారు. అనంతరం పరీక్ష కొనసాగుతున్న తీరును పరిశీలించి విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షల ముందు తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో టాలెంట్ పరీక్ష విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ నేతృత్వంలో పరీక్ష పేపర్‌ను తయారు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో ఉన్న భయం తొలగించడంతో వారిలోని నైపుణ్యాలను వెలికి తీయడానికి దోహదం చేస్తాయన్నారు. ఇలాంటి పరీక్షలు భవిష్యత్తులో పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి తొలి మెట్టు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నలంద కళాశాల యాజమన్యం ఉపాధ్యక్షుడు సల్ల విజయబాబు, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్, రవీందర్, విద్యార్థి జేఏసీ నాయకులు రాహుల్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లంకరాఘవులు పాల్గొన్నారు.

నూతన భాధ్యతలు స్వీకరించిన సీఐ

నవతెలంగాణ-నస్పూర్



శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బన్సిలాల్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన రమేష్ బాబు సీఎస్బీ-4 రామగుండం బదిలీ కాగా అయన స్థానంలో బన్సిలాల్‌ను నియమించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజి లేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐకి పలువురు అభినందనలు తెలిపారు.

రోడ్డుకు మరమ్మతులు చేయాలి

నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని ఎక్స్ రోడ్డు నుండి ఆసిఫాబాద్ వరకు జాతీయ రహదారిని మరమ్మత్తులు చేయాలని గిరిజన లంబాడిల ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా కార్యదర్శి బానోత్ రవీందర్ అన్నారు. ఆదివారం రోడ్డు పరిస్థితిని పరిశీలించి మాట్లాడారు. ఉట్నూర్ నుండి ఆసిఫాబాద్‌కు వెళ్లె జాతీయ రహదారి పూర్తిగా చెడిపోయిందన్నారు. గుంతలు పడి అధ్వానంగా మారిందన్నారు. దీంతో ఆటో, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వాలు మారిన్న రోడ్డు పరిస్థితి మారడం లేదన్నారు. ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే రోడ్డు సౌకర్యాలు కల్పించాలన్నారు. సంబంధిత అధికారులు రోడ్డును మరమ్మత్తులు చేయాలని లేని పక్షంలో ఆందోళను చేపడుతామని హెచ్చరించారు.

సమస్యల సాధనకు డీపోల వారీగా పర్యటిన

- ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయులు



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆర్టీసీ కార్మికుల సమస్యలను తెలుసుకోవడానికి డిపోల వారీగా పర్యటిస్తున్నామని సీఐటీయూ అనుబంధ సంఘం ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయులు అన్నారు. ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సంఘ బాధ్యులు ఆదిలాబాద్ డిపోలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కార్యవర్గం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయులు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు తీవ్రమైన వేధింపులు, పని ఒత్తిడికి లోనవుతున్నారన్నారు. వాటిని క్షేత్రస్థాయిలో తెలుసుకోని ప్రభుత్వానికి విన్నవించడానికి డిపోల వారీగా పర్యటిస్తున్నామన్నారు. మహాలక్ష్మీ పథకం వచ్చినప్పటి నుంచి డ్రైవర్లు, కండక్టర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. టికెట్ జారీ చేయడంలో కండక్టర్లు, బస్సులను స్టేజీల వద్ద ఆపడంతో డ్రైవర్లు ఒత్తిడి లోనవుతున్నారన్నారు. పథకాన్ని తాము స్వాగతిస్తున్నామని, పథకం విజయవంతం కావలంటే మరో మూడు వేల బస్సులను తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికుల మూడు హామీలను నేరవేరుస్తామని హామీ ఇచ్చిందన్నారు. కానీ ఇప్పటి వరకు దాని ఉసే లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ, డీఏ, బాండ్లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు, కోశాధికారి గంగాధర్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల చిన్నన్న, ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆదిలాబాద్ రిజియన్ కార్యదర్శి ఎన్‌బీ రావు, అధ్యక్షుడు అశోక్, డిపో కార్యదర్శి ఆశన్న, కోశాధికారి వెంకటేష్, నారాయణ, ఎన్‌బీ రావు, సురేష్, రమేష్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-జైపూర్

జైపూర్ పవర్ ప్లాంట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జేబీసీసీఐ సభ్యులు, సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, బొగ్గు పరిశ్రమల ఇన్‌ఛార్జి కొత్త కాపు లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అధ్యక్షతన సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం దుబ్బ పల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జైపూర్ పవర్ ప్లాంట్ కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఉదాసీన వైఖరి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సింగరేణి యాజమాన్యం వైఖరి మార్చుకోవాలని, కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ వేతనాలు అమలు చేయాలని, టెక్నికల్ నాన్ టెక్నికల్ డిప్లమా హోల్డర్స్ వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం కల్పించాలని అన్నారు. సమాన ప్రతిపత్తి కలిగిన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న పవర్ ప్లాంట్ నియమ నిబంధనలు అమలు చేస్తున్న సింగరేణి యాజమాన్యం జీతభత్యాలు అలవెన్సులు, కార్మికుల సంక్షేమం కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. శ్రమ దోపిడీ చేస్తున్న సింగరేణి వైఖరి వెంటనే మార్చు కొనుటకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా యాదగిరి సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ తోగరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి దుస్స భాస్కర్, మల్లేశ్, మధుకర్, శ్రీనివాస్, సతీష్, ఆర్గనైసింగ్ సెక్రటరీ అంజిరెడ్డి, శ్రీధర్, సుమన్, సురేందర్, కిషన్‌రెడ్డిని ఎన్నుకున్నారు.

ఆటో బోల్తా ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని ముత్నూర్, కేస్లాగూడ గ్రామాల మధ్య ప్రధాన రోడ్డుపై ఆటో బోల్తా పడిన ఘటనలో ఇద్దరు ప్రయాణికులకు గాయలయ్యాయి. పిప్రి నుంచి వాల్గొండకు ఆటోలో ఏర్మా కిషన్ కుటుంబ సభ్యులతో వెళ్తున్నారు. ఆదివారం ముత్నూర్ కేస్లాగూడ గ్రామాల మధ్య ఆటో అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఇందులో ప్రయాణిస్తున్న ఏర్మా కిషన్‌తో పాటు సింధు బాయి, దేవు బాయి, సునితలకు స్వల్పగాయాలయ్యాయి. అదే సమయంలో గుడిహత్నూరు నుంచి ఉట్నూర్ వైపు వస్తున్న జెడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్ధన్ క్షతగాత్రులకు అంబులెన్స్‌లో అస్పత్రికి పంపించారు. 108 పైలట్ ఆత్రం అశోక్, ఈఎంటీ ప్రవీణ్ సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారిని రిమ్స్‌కు తీసుకెళ్లారు.

కందుల కొనుగోళ్లు ప్రారంభం



నవతెలంగాణ-తాంసి

మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో ఆదివారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్, డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డితో కలిసి కందుల కొనుగోళ్ళు ప్రారంభించారు. అనంతరం యాదవ్ రెడ్డికా సంఘ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించి సన్మానించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసే విధంగా ఒత్తిడి తెస్తామన్నారు. రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు బీఆర్ఎస్ తరపున సహకారం ఉంటుందన్నారు. సానుకూలంగా స్పందించి కుల సంఘ భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న రత్న ప్రకాష్, జెడ్పీటీసీ రాజు, ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, సీఈఓ కేశవ్ రెడ్డి, కన్వీనర్ అరుణ్, మండల నాయకులు వెంకన్న, రఘు, సదానందం, లింగారెడ్డి, నారాయణ, గజానన్, భూమన్న, రజినీ కాంత్ పాల్గొన్నారు.

భగవాన్ బుద్ధ విగ్రహ ప్రతిష్టాపన పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఖానాపూర్

బుద్ధ విగ్రహ ప్రతిష్టాపనకు సంబంధించిన పోస్టర్లను శనివారం ఖానాపూర్ విశ్రాంతి భవనంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన 29 ఆదివారం రోజు నిర్మల్ జిల్లాలోని కనకాపూర్ గ్రామంలో జరుగుతుందని అంబేద్కర్ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రాసామళ్ల అశోక్ ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్, బుద్ధిస్ట్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఆర్ల రమేష్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు మల్లేపల్లి స్వామి, ఎస్సీ, ఎస్టీ అడ్వొకేట్ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి పి.రాజలింగం పాల్గొన్నారు.

ఉచిత బ్యూటీ పార్లర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

హెల్ప్ వీల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత బ్యూటీ పార్లర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ అధ్యక్షుడు అతిశ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి హెల్ప్ వీల్ ఫౌండేషన్ కృషి చేస్తోందని అన్నారు. మహిళలకు ఇప్పటికే ఉచిత కుట్టు మిషన్ శిక్షణను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 1 నుండి మహిళల కోసం ఉచిత బ్యూటీ పార్లర్ శిక్షణను ఇవ్వడం జరుగుతుందని ఆసక్తి గల యువతులు, మహిళలు ఈ నెంబర్ 7287905923కు సంప్రదించాలని తెలిపారు.

చలో ఎస్పీడీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరణ



నవతెలంగాణ-నిర్మల్

తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి 30న హైదరాబాద్ ఉన్న ఎస్పీడీ కార్యాలయం ముందు రాష్ట్రస్థాయి ధర్నాను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి కట్ల రాజన్న అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కేజీబీవీ ఎదుట పోస్టర్‌లు, కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్మిస్తున్న కేజీబీవీలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ అండ్ వర్కర్స్ చాలాకాలంగా కార్మికులను బానిసలుగా పనిచేయించుకుంటూ, కనీస వేతనాలు అమలు చేయడం లేదని అన్నారు. ఉద్యోగ భద్రత లేదన్నారు. రోజుకు 12 గంటలు పని చేయించుకుని, సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పుల్ని గౌరవించని ప్రభుత్వాలు మనల్ని పాలించడం సిగ్గుచేటన్నారు. బేసిక్ వేతనాన్ని నిర్ణయించాలని, కనీస సౌకర్యాలు వర్కర్స్‌కి కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ వర్కర్‌లందరిని పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ మాట నిలబెట్టుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకి కేజీబీవీలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు విజయ, చిన్నమ్మ గంగామణి, నసిమా, పుష్ప, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కట్ల లక్ష్మీ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ రెగ్యులైజేషన్‌కై జనవరి 30న తలపెట్టిన చలో ఎస్పీడీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కేజీబీవీ పాఠశాల ప్రాంగణంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ అండ్ వర్కర్స్ ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. గంగన్న, కేజీబీవీ యూనియన్ కార్యదర్శి కవితా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్మిస్తున్న కేజీబీవీలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ అండ్ వర్కర్స్ చాలాకాలంగా కార్మికులను బానిసలుగా పనిచేయించుకుంటూ కనీస వేతనాలు అమలు చేయని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు భద్రత లేని పరిస్థితి ఉందని, రోజుకు 12 గంటలు పని చేయించుకుని, సుప్రీంకోర్టు,



హైకోర్టు తీర్పుల్ని గౌరవించని ప్రభుత్వాలు మనల్ని పాలించడం సిగ్గుచేటన్నారు. అందరిని పర్మినెంట్ చేయాలని, కనీస బేసిక్ వేతనాన్ని నిర్ణయించాలని అన్నారు. కనీస సౌకర్యాలు వర్కర్స్‌కి కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ అందరిని పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చిన సీఎం మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకి కేజీబీవీలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కే.లక్ష్మి, సహేద బేగం, లావణ్య, సుశీల, రేణుక, పాల్గొన్నారు

నాగోబాను దర్శించుకున్న కార్మికశాఖ ముఖ్య కార్యదర్శి



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన నాగోబా జాతరకు శనివారం ప్రభుత్వ కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి రాణి కౌముదిని దర్శించుకున్నారు. ఆమెకు మెస్రం వంశీయుల తరపున ఆలయ కమిటీ చైర్మెన్ మెస్రం తుకారాం సుస్వాగతం పలికారు. ఆలయం ఆవరణలో శాలువాతో సత్కరించారు. పవిత్ర నాగోబా మొమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె వెంట ట్రైనీ కలెక్టర్ శ్రీజ, ఐటీడీఏ ఏపీఓ రాంబాబు ఉన్నారు. పవిత్ర నాగోబా జాతరకు రెండు రోజులే మిగిలి ఉండటంతో భక్తుల తాకిడి మధ్యాహ్నం తరువాత పెరిగింది. నాగోబా దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.

స్పౌజ్ కేటగిరీలో కేటాయింపులు చేపట్టాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గిరిజన సంక్షేమ శాఖలోని ఉపాధ్యాయులకు స్పౌజ్ కేటగిరిలో కేటాయింపులు చేపట్టాలని ఎస్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాదవ్ అశోక్ కుమార్, మూగ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం గత సంవత్సరం తీసుకువచ్చిన అసంబద్ధమైన 317 జీఓ ద్వారా వేర్వేరు జిల్లాలకు కేటాయించబడిన గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయ దంపతులను వెంటనే జిల్లాకు బదిలీ చేయాలని కోరారు. ప్రభుత్వం ఈనెల 26న స్పౌజ్ కేటగిరీలో 13 జిల్లాల అన్‌లాక్ చేసింది. అయితే అదిలాబాద్ జిల్లాకు కేవలం స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను మాత్రమే కేటాయింపులు చేసి, ఎస్జీటీ ఉపాధ్యాయులను గ్రేడ్-2 పండితులను కేటాయించకపోవడం విడ్డూరమని తెలిపారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా స్పౌజ్ కేటగిరీలో వెంటనే జిల్లాకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏవో కుంటి సాకులు చెబుతూ కొంతమంది ఉపాధ్యాయులు మాత్రమే కేటాయించి మిగతా వారిని విస్మరించడం తగదని పేర్కొన్నారు. మల్టీజోన్ పోస్టులు, జోనల్ పోస్టులు, తగినన్ని ఖాళీలు లేవు అనే తదితర కారణాలు చెబుతూ ప్రభుత్వం తప్పించుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే స్పౌజ్ కేటగిరిలో అన్ని రకాల కేటగిరిల ఉపాధ్యాయులను జిల్లాకు కేటాయింపులు చేపట్టాలని లేనిపక్షంలో జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఐఏఎస్, ఐపీఎస్ పరీక్షపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని 30న సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జెడ్పీ సమావేశం మందిరంలో ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ ఆకాడమి సహకారంతో యూపీఎస్సీ గ్రూప్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పరీక్షలపై అవగాహన కల్పించేందుకు 30న ఉదయం 10 గంటలకు సదస్సు నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం జిల్లా కార్యదర్శి బైరి సోమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పరీక్షలకు సంబంధించిన కరపత్రాలను జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆత్రం కిష్టన్న, ఆడ అర్జున్, దీపక్ పాల్గొన్నారు.

నైట్ హాల్ట్ బస్ సేవలను ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ-సారంగాపూర్



మండ కేంద్రం మీదుగా నిర్మల్ నుంచి మహారాష్ట్రలోని అప్పారావుపేట గ్రామం వరకు టీఎస్ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం శనివారం నైట్ హాల్ట్ బస్ సేవలను మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి జెండా ఊపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిర్మల్ నుంచి అప్పారావుపేట్ మధ్య రాకపోకలు సాగించే ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షింతంగా సకాలంలో ఇంటికి చేరుకోవచ్చని అన్నారు. గ్రామానికి నైట్‌హాల్ట్ బస్సు సేవలు ప్రారంభం కావడంతో విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు తప్పాయని తెలిపారు. నైట్‌హాల్ట్ బస్సు ఏర్పాటు చేయడం వల్ల ఉదయం సమయంలో స్కూళ్లకు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు, ఆస్పత్రులకు వెళ్లే వచ్చే వారికి ఈ బస్ సేవలు ఎంతో సౌకర్యంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సాయన్న, అల్లోల మురళీధర్ రెడ్డి, డీసీసీబీ మాజీ అధ్యక్షులు రాంకిషన్ రెడ్డి, ఎంపీపీ మహిపాల్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ నారాయణ రెడ్డి, అడెల్లి ఆలయ ఛైర్మెన్ అయిటి చందు, ఎఎంసీ చైర్‌పర్సన్ ఆశ్రిత శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ ఛైర్మెన్ మాణిక్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మాధవ్ రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అప్పారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నెలవారి వేతనం ఇవ్వాలని తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-లోకేశ్వరం

పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న పశుమిత్రలకు నెలవారి వేతనంతో పాటు పారితోషికం ఇవ్వాలని శనివారం తహసీల్దార్ సరితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పశుమిత్రలు మాట్లాడుతూ పశుసంవర్ధకశాఖలో పశుమిత్ర పేరుతో పశువులకు సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. తమకు ప్రభుత్వం పారితోషకంతో పాటు నెలవారి వేతనం ఇవ్వాలని కోరారు. జిల్లాలో 44 మంది పశుమిత్ర సిబ్బంది పనిచేస్తున్నారని, గడిచిన 8 నెలల నుండి పనిచేస్తున్నప్పటికి ఇంతవరకు సగటు వేతనం నిర్ణయించలేదని వాపోయారు. ఎలాంటి పారితోషకం కూడా ఇవ్వలేదని తెలిపారు.

జాతర పోస్టర్ల విడుదల

నవతెలంగాణ-తలమడుగు

మండల కేంద్రంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే రాథోడ్‌ను పిప్పల్‌కోటి సర్పంచ్ కళ్యాణి గంగయ్య గ్రామస్తులతో పాటు వచ్చి శనివారం కలిశారు. తమ గ్రామంలోని వెంకటేశ్వర స్వామి జాతర పోస్టర్లను ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు చేతుల మీదుగా శనివారం విడుదల చేశారు. భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి వెంకటేశ్వర స్వామి జాతర ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి మూడో తేదీ వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పోస్టర్లు విడుదల చేసిన వారిలో గ్రామ గ్రామస్తులు రామ్‌రెడ్డి, రమణారెడ్డి, తలమడుగు మండల బీఆర్ఎస్ నాయకులు వసంత్ రెడ్డి, కిరణ్, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

భగవాన్ గౌతమ బుద్ధ విగ్రహ ప్రతిష్టాపన ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-లోకేశ్వరం

భగవాన్ గౌతమ బుద్ధ విగ్రహ ప్రతిష్టాపనకు ఆదివారం మండలంలోని కనకాపూర్ గ్రామానికి డా.బీఆర్ అంబేద్కర్ మనమడు బీఆర్ యశ్వంత్ అంబేద్కర్ రానున్న సందర్భంగా అక్కడి ఏర్పాట్లను శనివారం ముధోల్ సీఐ వినోద్‌రెడ్డి, ఎస్సై సాయికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాలయి నరేష్, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు, బుద్ధ విహార్ కమిటీ సభ్యులు ఉన్నారు.

ముత్యాల పోచమ్మ ఆలయ హుండీ లెక్కింపు

నవతెలంగాణ-ఖానాపూర్

ముత్యాల పోచమ్మ ఆలయ హుండీ లెక్కింపు శనివారం ఆలయ కమిటీ నిర్వహించారు. ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్ మాట్లాడుతూ వచ్చే నెలలో శ్రీ ముత్యాల పోచమ్మ జాతర మహోత్సవం ఉంటుందని అన్నారు. శనివారం ఆలయ హుండి లెక్కింపు నిర్వహించగా హుండీ ఆదాయం రూ.69 వేల 430 ఆదాయం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొండాడి నాగేందర్ రావు, ప్రధాన కార్యదర్శి ఐలేని రంజిత్ రావు, కోశాధికారి కత్తులపురం గంగనర్సయ్య, ఉపాధ్యక్షులు లాండేరి రమేష్, అంకర్ శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు ఐలేని అశోక్ రావు, సుతరి రవీందర్, ప్రచార కార్యదర్శి అంగర్ నవీన్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు ధాదే సాయి, గోవర్ధన్, నరేష్, ఆలయ కమిటీ అర్చకులు శరత్ చంద్ర శర్మ పాల్గొన్నారు.

30న సివిల్ సర్వీసెస్ పరీక్షలపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-ఉట్నూర్

తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర రెండో మహాసభల సందర్భంగా సివిల్ సర్వీసెస్ పరీక్షలపై 30న అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు తుంరం ఈశ్వర్, రాష్ట్ర నాయకులు ఆత్రం తనుష్, జిల్లా కార్యదర్శి బైరి సోమేష్ అన్నారు. శనివారం స్థానిక పోస్టుమెట్రిక్ బాలుర వసతి గృహంలో తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ పరీక్షల అవగాహన సదస్సుకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఏవీఎస్ రాష్ట్ర రెండో మహాసభలు ఫిబ్రవరి 5, 6వ తేదీల్లో జరుగుతున్న సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమీ సహకారంతో అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీలతో పోటీ పరీక్షలకు, సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులకు ఉచితంగా అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన సదస్సు స్థానిక పీఎంఆర్సీ భవన్‌లో 30న మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు ఈ అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉండాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-బోథ్

రైతులకు అండగా ఉండాలని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డ్‌లో మార్కెట్ కమిటీ చైర్మెన్ ప్రమాణ స్వీకార మహోత్సవాని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంటు, మిషన్ కాకతీయ ప్రాజెక్టుల నిర్మించి కుడి, ఎడమ కాలువలు నిర్మించి రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తోందని అన్నారు. అలాగే రైతులకు సబ్సిడీతో కూడిన విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా సోలంకి రుక్మన్ సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు. వైస్ చైర్మెన్ ఎల్టి సంజీవరెడ్డితో పాటు పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం మార్కెట్ చైర్మెన్‌తో పాటు పాలకమండలి సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు తాహెర్, ఆత్మ చైర్మెన్



మల్లెపూల సత్యనారాయణ, స్థానిక సర్పంచ్ సురేందర్ యాదవ్, నాయకులు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

బోథ్ నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం



నవతెలంగాణ-తాంసి

వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుక రావడంతో పాటు బోథ్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఏగురవేయడానికి మనం అందరం సైనికుల్లా పని చేద్దామని టీపీసీసీ కార్యవర్గ సభ్యులు బోథ్ నియోజక వర్గ ఇన్‌చార్జీ డాక్టర్ వన్నెల అశోక్ అన్నారు. శనివారం భీంపూర్ మండలంలోని బెల్సారీరాంపూర్ అందర్‌బంద్, కైరిగూడ, గోనా, గ్రామాల్లో మండల నాయకులతో పాటు కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్న ఏవ్వరికి భయపడకుండా పార్టీలోని ఉన్న మి అందరికీ కృతజ్ఞతలు అన్నారు. సోనియా రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నాయకత్వంలో వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి తీసుకురావడానికి మనం అందరం ఒక సైనికుల్లా పనిచేద్దామని అన్నారు. రాష్ట్రంలో దొరల పరిపాలన కొనసాగుతుందని అన్నారు. కేంద్రంలో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పెంతందర్ల కోసమే మోడీ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు నిరుపేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచేది కేవలం కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు, నిరుద్యోగులు, విద్యార్థులు ఆలోచించి కేసీఆర్‌ను గద్దెదించి కాంగ్రెస్‌ని అధికారంలోకి వచ్చేలా పని చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్, అన్ను పటేల్, రాజబలి, విజయ్, స్వామి, భూమన్న, కిషన్, ఉన్నారు.

ఫిబ్రవరి 9న హైదరాబాద్ మహాధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నిర్మల్

రాష్ట్రంలోని ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించు మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ దుర్గం నూతన్ కుమార్ అన్నారు. శనివారం ప్రజా సంఘాల కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఫిబ్రవరి 3న మండల తహసీల్దార్ కార్యాలయాల్లో సమస్యలపై దరఖాస్తులు ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలోని పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలను కేటాయిస్తామంటూ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. అసెంబ్లీ సమావేశాలలో ఇండ్లు, ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని, ఈ బడ్జెట్ సమావేశాలలో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు జాన్‌పాల్, నాగేల్లి నర్సయ్య పాల్గొన్నారు.



డీఎస్ఓ మహసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నార్నూర్

వచ్చే నెలలో 11, 12 తేదీల్లో ఉట్నూర్‌లో నిర్వహించే డీఎస్ఓ మహాసభలను విజయవంతం చేయాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర కార్యదర్శి కుటికెల శంకర్, డీఎస్ఓ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు వాగ్మారే సంభాజి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి మహాసభకు సంభందించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్య సంవత్సరం దాదాపు ముగింపుకి వచ్చినప్పటికీ విద్యారంగ సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సరైన మౌలిక వసతుల, సదుపాయాల కల్పన, ఉపాధ్యాయుల నియామకాల్లో ప్రభుత్వం విఫలం అయిందన్నారు. ప్రభుత్వ కాలేజీలు, యూనివర్సిటీ లు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. విద్యారంగ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం కోసం మహాసభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, ప్రజలు, సహాయ సాకారాలు అందించి మహాసభను విజయవంతం చేయాలని కోరారు. వారి వెంట కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.



కోర్టు ఆదేశాలు ధిక్కరించినందుకు పలువురుపై కేసు నమోదు

నవతెలంగాణ-నిర్మల్

కోర్టు ఆదేశాలు ధిక్కరించినందుకు పలువురుపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ శ్రీనివాస్ శనివారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని బోయవాడకు చెందిన జింక లక్ష్మి, ఆమె కుటుంబం సుమారు 20 సంవత్సరాల నుండి తోకల భూదేవి ఇంట్లో అద్దెకు ఉంటుంది. సుమారు 15 సంవత్సరాల నుండి తోకల భూదేవి, జింకల లక్ష్మిని ఇల్లు ఖాళీ చేయమని కోరగా, జింక లక్ష్మి ఇల్లు ఖాళీ చేయలేదు. ఈ విషయంలో భూదేవి కోర్టును ఆశ్రయించగా, కోర్టు జింక లక్ష్మిని ఇల్లు ఖాళీ చేసి, తోకల భూదేవికి ఇల్లు అప్పగించి అప్పటినుంచి ఉన్న అద్దె చెల్లించాలని ఆదేశించింది. ఈ మేరకు 15 డిసెంబర్ 2022న కోర్టు అదేశం ప్రకారం పోలీసులు, కోర్టు సిబ్బంది కలిసి జింక లక్ష్మిని ఇల్లు ఖాళీ చేసి, భూదేవికి ఇల్లు అప్పగించే పనిలో ఉండగా, అంతలో జింక లక్ష్మీ, ఆమె కుటుంబ సభ్యులు కలిసి పోలీసులు, కోర్టు సిబ్బందికి విధులకు ఆటంకపరిచి, కోర్టు ఆదేశాలు ధిక్కరించారు. ఈ నేపథ్యంలో జింక లక్ష్మి, ఆమె కుమారులు అభిలాష్, అరవింద్, కుటుంబ సభ్యులు శ్రావణి, ఇంకా ఇతరులపై కేసు నమోదు చేసి, శుక్రవారం పట్టణ పోలీసులు అరెస్టు చేసి జైలుకి తరలించారు. ఎవరైనా కోర్టు ఆదేశాలును దిక్కరించినచో వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవడమే కాకుండా, వారిని జైలుకి తరలించడం జరుగుతుందని సీఐ తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

నవతెలంగాణ-బజార్‌హత్నూర్

గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ఘటనలో ఒకరు మృతిచెందగా, మరోకరికి తీవ్రగాయాలైన సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఏఎస్సై దారా సింగ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొల్హారి గ్రామానికి చెందిన దుదుడే కైలాస్(17), మహరాష్ట్రకు చెందిన తమ బంధువైన కుప్పే అరవింద్(18)తో కలిసి మండల కేంద్రానికి వెళ్తున్న సమయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కుప్పే అరవింద్ అక్కడికక్కడే మృతిచెందగా, కైలాస్‌కు తీవ్రగాయాలయ్యాయి. వైద్యం కోసం వెంటనే అంబులెన్స్‌లో రిమ్స్‌కు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్సై తెలిపారు.

పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

నవతెలంగాణ-బజార్‌హత్నూర్

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దేగామలో విద్యార్థుల బంగారు భవిష్యత్‌కై పాఠశాలలో మౌలిక సదుపాయాలను, మండల పరిషత్ నిధులతో నిర్మాణం చేపట్టి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంచుతానని వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, ఎంపీడీఓ రాధలు హామీ ఇచ్చారు. శనివారం పాఠశాలను సందర్శించి సమస్యలను, పాఠశాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా పాఠశాలలో తరగతి గదుల్లో ఫ్లోరింగ్ లేక పాములు, తేళ్ల వస్తున్నాయని, ప్రహరీ గోడ లేకపోవడంతో పశువులు పాఠశాలలో వస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీలు సర్పంచ్‌లు గ్రామాల్లో తీవ్రమైన పిచ్చికుక్కల బెడద ఉందని అధికారుల దృష్టికి తీసుకురావడంతో ఎంపీడీఓ రాధ పంచాయతీ కార్యదర్శి శంకర్, దేగామ సర్పంచ్ దుర్వ లక్ష్మణ్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించడం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిహారం అందించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-తాంసి

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని శనివారం గ్రామ సర్పంచ్‌తో పాటు జెడ్పీటీసీ రాజు బాధితున్ని తీసుకొని జిల్లా కలెక్టర్ సిక్తపట్నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. గత వారం రోజుల కింద మండల కేంద్రానికి చెందిన పుట్ట పెంటన్నకు చెందిన పన్నెండు మేకలు పంట చేనులో విషపూరిత నీళ్ల తాగి మేకలు మృతి చెందడం జరిగిందని తెలిపారు. దాదాపు లక్ష యాభై వేల వరకు నష్టపోవడం జరిగిందని తెలియజేశారు. బాధితుడు గత ఏన్నో సంవత్సరాలుగా మేకలే జీవనాధారంగా వాటి పైనే అదరపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని తెలిపారు. ఒకేసారిగా పన్నెండు మేకలు మృతి చెందడంతో జీవనాధారం కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. నిరుపేద బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు.

గుప్త నిధుల తవ్వకాలు చేపడితే చర్యలు

నవతెలంగాణ-సిర్పూర్(టి)

గుప్త నిధుల తవ్వకాల లాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ డీకొండ రమేష్ హెచ్చరించారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చీలపెల్లి గ్రామ శివారులో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుపుతున్నారని, నమ్మదగిన సమాచారం మేరకు తమ సిబ్బందితో తనిఖీ నిర్వహించామన్నారు. నలుగురు వ్యక్తులు అక్కడ అనుమానాస్పదంగా వస్తువులు చేతపట్టుకొని ఉండగా వారిని అదుపులోకి తీసుకొని విచారించామని తెలిపారు. పారిగాంకు చెందిన నగపురె పురుషోత్తం, నవెగాంకు చెందిన చౌదరి పురుషోత్తం, చీలపెల్లి గ్రామానికి చెందిన సిండె బాబాజీ, మడావి ఉమాజీని తహసీల్దార్ జమీర్ సమక్షంలో బైండోవర్ చేశామని పేర్కొన్నారు.

రథసప్తమి పూజలో పాల్గొన్న సింగరేణి డైరెక్టర్

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

రథసప్తమి సందర్భంగా పట్టణంలోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం నిర్వహించిన రథసప్తమి గోదా కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం సింగరేణి డైరెక్టర్ డి.సత్యనారాయణ హాజరయ్యారు. పదహారు పండుగ పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్ డి.సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి డివిజన్‌లో పలు కార్యక్రమాలు సందర్శించడానికి వచ్చిన తరుణంలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నాని పేర్కొన్నారు. గతంలో ఈ డివిజన్‌లో పని చేసినప్పుడు వెంకటేశ్వర స్వామి ఆలయానికి తరచుగా దర్శించుకునే వాడినని తెలిపారు. అనంతరం మహిళ భక్తులు ఆయనకు శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో వర్క్ షాప్ డీజీఎం చంద్రశేఖర్‌రెడ్డి, డీవైజీఎం, ఎంసీఎస్పీ శ్రీరాంపూర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

• బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



నవతెలంగాణ-కాసిపేట

విద్యార్థు మంచిగా చదువు కుంటేనే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. విద్యార్థులకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ముందుగా దేవాపూర్ ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా కాసిపేట కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ కళాశాలలో హాజరు శాతం పెంచాలని సూచించారు. భోజనం పెట్టడానికి ఎన్ని ఇబ్బందులున్నా స్వయంగా ఏర్పాటు చేస్తానని, కాని విద్యార్థులు ఉన్నతంగా చదువుకోవాలని సూచించారు. ఎవరూ పేదవారు కాదని, లక్ష్యం లేని వారు పేదవారని, లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు తమ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీఐఈఓ శైలజ, ఎంపీపీ రొడ్డ లక్ష్మీ, జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, వైస్ ఎంపీపీ విక్రంరావు, బీఆర్ఎస్ మండల అధ్యకుడు రమణారెడ్డి, సర్పంచ్ బాదు, ఎంపీటీసీ రాంచందర్, నాయకులు బోయిని తిరుపతి, వేణు, సత్తయ్య, పిట్టల సుమన్, ప్రిన్సిపాల్ రవీందర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు



నవతెలంగాణ-జైపూర్

మండలం ఇందారం గ్రామ పంచాయతీలోని దొరగారిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం సామూహిక సీమంతాలు చేశారు. స్థానిక అంగన్‌వాడీ టీచర్ గడ్డం సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ గడ్డం మంజుల ప్రసాద్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ కవిత హాజరయ్యారు. సీమంతం చేయడంతో పాటు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సంధర్భంగా సూపర్‌వైజర్ కవిత మాట్లాడుతూ పిల్లలకు పోషక విలువలు కలిగివున్న ఆహారం అందించాలని, అదేవిధంగా గర్భిణులకు సరైన పోషకాహారం అందించాలని సూచించారు. అదేవిధంగా ప్రీ స్కూల్ విద్యా, అదనపు ఆహారం అందించడంపై పిల్లల తల్లితండ్రులతో చర్చించారు. కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సుమతి, కల్పన, అంగన్‌వాడీ టీచర్లు కళ్యాణి, తిరుమలేశ్వరి, సరిత, నలిని పాల్గొన్నారు.

జంతు సంరక్షణ పక్షోత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ-మంచిర్యాల

జాతీయ జంతు సంరక్షణ పక్షోత్సవాలు సందర్భంగా శనివారం జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ సమన్వయంతో వ్యాసరచన, ఉపన్యాస, పెయింటింగ్ పోటీలను స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వెటర్నరీ డాక్టర్ శంకర్ లింగం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మూగజీవులైన వివిధ రకాల జంతువుల పట్ల దయ, కరుణ చూపాలని సకల ప్రాణుల రక్షణ పౌరులందరీ భాధ్యత అని విద్యార్థులకు సూచించారు. డీఈఓ కార్యాలయ సీఎంఓ కె.చౌదరి, జిల్లా పర్యావరణ విద్య శిక్షకుడు గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ మానవాళి మనుగడ అన్ని జంతువులు ప్రాణులపై ఆధారపడి ఉంటుందని జీవవైవిధ్యాన్ని కాపాడు కోవాలని సూచించారు. పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులను డీఈఓ ఎస్.వెంకటేశ్వర్లు సందర్శించి పాల్గొంటున్న విద్యార్థులని అభినందించారు. న్యాయ నిర్ణేతలుగా శ్రీనివాస్ వర్మ, మహేష్, భాగ్య లక్ష్మి, సునీత దేవి పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే బీఆర్ఎస్ లక్ష్యం

నవతెలంగాణ-దహెగాం

పేద ప్రజల అభ్యున్నతే బీఆర్ఎస్ లక్ష్యమని జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.1.16 కోట్లు మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు విద్య, వైద్యం అందించడంలో దేశంలోనే రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. కేసీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో సైతం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరామారావు, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు సంతోష్‌గౌడ్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు బండ కృష్ణమూర్తి, సర్పంచ్ పుష్పాల లక్ష్మి, ఎంపీటీసీ రాపర్తి జయలక్ష్మి, తహసీల్దార్ మధుకర్, ఎంపీడీఓ రాజేశ్వర్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పశు మిత్రలకు కనీస వేతనం చెల్లించాలి

• సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి



నవతెలంగాణ-మంచిర్యాల

రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ పరిధిఓ ఎలాంటి పారితోషకం ఇవ్వకుండా సేవలు చేయించుకుంటున్న పశు మిత్రలకు కనీస వేతనం చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి డిమాండ్ చేశారు. పశుమిత్రల సంఘం(సీఐటీయూ) ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని చార్వక హాల్ నందు జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. అనంతరం బెల్లంపల్లి చౌరస్తా నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ పరిధిలో పశుమిత్ర పేరుతో జంతువులకు ఆరోగ్యపరమైన సేవలు రాష్ట్ర ప్రభుత్వం చేయించుకుంటోందని అన్నారు. గత 8 సంవత్సరాల నుండి సేవలు చేస్తున్న వారిలో ఎక్కువ మంది మహిళలే ఉన్నారనీ తెలిపారు. వీరికి ఐకేపీ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వము ఎలాంటి పారితోషికాలు, జీతం నిర్ణయించకుండా పశువైద్య శాఖలో పశుమిత్రులుగా నియమించారని పేర్కొన్నారు. వీరికి తమ ఊరుతో పాటు సబ్ సెంటర్ పరిధిలోని రైతులకు సంబంధించిన జంతువుల ఆరోగ్య సమస్యలను రాత్రనక పగలనక ఎప్పుడు పిలిస్తే అప్పుడు వెళ్లి అవులు, బర్రెలు, మేకలు, గొర్రెలు, కోళ్లు, కుక్కలు జంతువులకు వైద్యపరమైన కృత్రిమ గర్భదారణ, వాక్సిన్, టీకాలు వేయటం, నట్టల మందు వేయటం, శస్త్ర చికిత్సలు అందిస్తున్నారని వివరించారు. సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వమే మహిళా కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకోవడం సిగ్గుచేటన్నారు. వేతనం నిర్ణయించి చెల్లించాలని, లేని పక్షంలో రాబోయే రోజుల్లో పశుమిత్రల పోరాట మార్గం ద్వారా హక్కులు సాధించుకుంటామని స్పష్టం చేశారు. ఫిబ్రవరిలో 1వ తేదీన ఛలో హైదరాబాద్ సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా హైదరబాద్‌ను స్తంభింప చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం నూతన జిల్లా కమిటీ 16 మందితో ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో శ్రీలత, సునీత, లావణ్య, రాజేశ్వరి, మల్లికా, స్వప్న, నీరజ, మంజుల, సరోజ, లక్ష్మి, సరిత, శ్రీలత, రాజేశ్వరి పాల్గొన్నారు.

అదుపుతప్పి బొలెరో వాహనం బోల్తా

• ప్రమాదంలో ఒకరి మృతి.. ఇద్దరికి గాయాలు



నవతెలంగాణ-కోటపల్లి

మండలంలోని లక్ష్మీపూర్ వద్ద శనివారం రోడ్డు ప్రమాదంలో బులోరో వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కోటపల్లి మండలంలోని అన్నారం గ్రామం నుంచి సిరొంచకు టమాటాలతో వెళ్తున్న వాహనం లక్ష్మీపూర్ వద్ద నేషనల్ హైవేపై అదుపు తప్పి బోల్తా కొట్టింది. అన్నారం గ్రామనికి చెందిన వాహన డ్రైవర్ గొల్లగట్టు సమ్మయ్య(25), తాళ్ళ రమేష్(40), సయ్యద్ బాబా(28), కొండపర్తి మహేశ్ లు వేర్వేరు పనుల నిమిత్తం మహారాష్ట్రలోని సిరోంచ గ్రామానికి టమాటాల లోడ్‌తో వెళ్తున్నారు. లక్ష్మీపూర్ గ్రామానికి సమీపంలో వాహనం అతివేగంగా ఉండడంతో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో డ్రైవర్ గొల్లగట్టు సమ్మయ్య అక్కడికక్కడే మృతి చెందగా తాళ్ల రమేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అటుగా ప్రయాణిస్తున్నవారు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వటంతో గాయపడిన వారిని చెన్నూర్ ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న సీఐ విద్యాసాగర్, ఎస్సై వెంకట్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

ముంపు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి



నవతెలంగాణ-కోటపల్లి

కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో ముంపుకు గురవుతున్న పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం(ఏఐకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కొల్లూరు గ్రామంలో ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షుడు సంకెరవి అధ్యక్షతన మండల స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హజరై వారు మాట్లాడారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్ కారణంగా చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి, జైపూర్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో వరద ముంపు వల్ల పంటలు నష్టం పోవడం జరిగిందని పేర్కొన్నారు. రైతులు అప్పులు తెచ్చి పంటలు వేస్తే వరదల వల్ల నష్టం జరిగిందని, పట్టించుకోవాల్సిన ప్రభుత్వాలు చేతులెత్తేశాయని విమర్శించారు. ఇప్పటికైనా జరిగిన నష్టానికి ఎకరాకు రూ.25 వేలు ఇవ్వాలని, లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం జిల్లా కార్యదర్శి బోడంకి చందు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర పున్నం, కావేరి రవి, దామోదర్ మారన్న, చంద్రన్న, కరీమా, అవేజ్, రాజన్న, భీమయ్య, శ్రావణ్, వెంకటస్వామి, సమ్మ గౌడ్ పాల్గొన్నారు.

ఏరియా రక్షణాధికారికి ఘన సన్మానం

నవతెలంగాణ-నస్పూర్

ఏరియా రక్షణాధికారి జనవరి 31వ తేదీన పదవి విరమణ పొందుతున్న సందర్భంగా టీబీజీకేఎస్ నాయకులు, హెచ్ఎంఎస్ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఆర్కే 7 గని మేనేజర్‌గా విధులు నిర్వహించి కార్మికుల పక్షపాతిగా ఉంటూ కార్మిక సమస్యలు తీర్చడంలో ముందున్న వ్యక్తిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, కాలినడకన భూగర్భ గనిలోకి దిగే కార్మికులకు కష్టాలు తీర్చడానికి చైర్ కార్ విధానాన్ని తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించారని గుర్తు చేశారు. ఉద్యోగంలో పదవి విరమణ సహజమని, వారు పదవి విరమణ తర్వాత ఆయురారోగ్యాలతో ఉండాలని, వృత్తిలో వారికి ఉన్న అనుభవాలను, జ్ఞాపకాలను రాబోయే యువతరానికి అందించాలని అన్నారు. యూనియన్లకు అతీతంగా మెలిగిన వ్యక్తి అని అందుకే శ్రీరాంపూర్ ఏరియాలో అన్ని వర్గాల నుండి వారికి అభిమానాలు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో టీబీజీకే స్పీడ్ సెక్రటరీ మెండే వెంకటి, హెచ్ఎంఎస్ ఫిట్ సెక్రటరీ సదిరం రాజేంద్రప్రసాద్, టీబీజీకేఎస్ నాయకులు అశోక్, తొంగల రమేష్, ప్రేమ్ కుమార్, బుచ్చన్న, ప్రతాప్, రాజు నాయక్, లక్ష్మీనారాయణ, హెచ్ఎంఎస్ నాయకులు శివకుమార్, రామకృష్ణ, శ్రీనివాస్, సత్య వర్మ, కొండ మురళి, మధు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం

• ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

నవతెలంగాణ-సిర్పూర్(టి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాల సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తోందని, దానిలో భాగమే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో 20 మందికి షాదీముభారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఆడబిడ్డల వివాహం కోసం ఇలాంటి పథకాలను ప్రవేశపెట్టలేదని, తెలంగాణ ముఖ్యమంత్రి అన్ని సామాజిక వర్గాల గురించి నిత్యం ఆలోచించి అభివృద్ధి దిశగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జమీర్, కోఆప్షన్ సభ్యుడు కిజర్‌హుస్సేన్, హుడ్కిలి సర్పంచ్ ఉప్రె ప్రభాకర్, గ్రంథాలయ కమిటీ సభ్యులు నేరేటి సత్యనారాయణ పాల్గొన్నారు.

బ్యాంకర్లు రైతుబంధు డబ్బులు ఇవ్వాలి



నవతెలంగాణ-జన్నారం

బ్యాంకర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా రైతుబంధు డబ్బులను ఇవ్వాలని సీపీఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కలిందర్ ఖాన్ అన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల యాసంగి పంట కోసం పెట్టుబడులను ఉద్దేశించి ఇస్తున్న రైతుబంధు డబ్బులను బ్యాంకర్లు, పాత అప్పు కింద జమ చేసుకొని రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతుబంధు డబ్బులను రైతులకు అందించాలని సీపీఐ డిమాండ్ చేస్తుందన్నారు. జన్నారంలో విద్యుత్ వోల్టే సమస్యతో ప్రజలు, వ్యాపారస్తులు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. మండలంలో ఎక్కువగా రైతులు వరి సాగు చేశారని అవి కేవలం బోరుబావుల కిందే సాగుతున్నాయి అన్నారు. విద్యుత్తు సక్రమంగా లేకపోవడంతో లో వోల్టేజ్ సమస్యతో రైతుల వరి పంట పొలాలు ఎండిపోయే పరిస్థితులు ఉన్నాయన్నారు. అప్రకటిత కరెంటు కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. అలాగే మండలంలో పోడు భూములపై అధికారులు సర్వే నిర్వహించి అర్హులైన వారికి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 22న సీపీఐ పోడు భూములపై సర్వే నిర్వహించి పూర్తిస్థాయి నివేదిక తయారుచేసి రాష్ట్ర నాయకత్వానికి అందించి తద్వారా ప్రభుత్వానికి ఈ నివేదికలు సమర్పిస్తామన్నారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి తిరుపతి, మండల కన్వీనర్ మామిడి విజయ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోకల సరస్వతి, జిల్లా నాయకురాలు జే కృప పాల్గొన్నారు.

వ్యక్తిగత భద్రత, బాధ్యతలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-నస్పూర్

కార్మికులు వ్యక్తిగత భద్రత, బాధ్యతలపై ఆర్కే-7 గనిలో జీఎం సేఫ్టీ బెల్లంపల్లి రీజియన్ జాన్ ఆనంద్, సిమ్ స్టార్స్ మేనేజర్ విజయ్ కుమార్, శ్రీరాంపూర్ ఏరియా సేఫ్టీ ఆఫీసర్ గోసిక మల్లేష్ శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. వారు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికుడు వ్యక్తిగత భద్రత, బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని, రక్షణ సూత్రాలు పాటిస్తూ ప్రమాద రహిత సింగరేణిగా గుర్తింపు తేవాలని అన్నారు. సింగరేణి సంస్థలో ప్రతి ఒక కార్మికుని రక్షణే సంస్థకు ముఖ్యమని తప్పని సరిగా గనిలో అందరూ రక్షణ పరికరాలు ధరించి పనులు చేయాలని కార్మికులకు సూచించారు. ఆర్కే 7 వార్షిక ఉత్పత్తిలో సత్తా చాటాలని ఈ జనవరి నెలలో 107 శాతం ఉత్పత్తి సాధించామని రానున్న రోజుల్లో వార్షిక లక్ష్యాన్ని సాధించే విధంగా కార్మికులు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమం అనంతరం జనవరి 31వ తేదీన పదవీ విరమణ పొందుతున్న ఏరియా రక్షణ అధికారి గోసిక మల్లేష్‌ను జీఎం సేఫ్టీ బెల్లంపల్లి రీజియన్ జాన్ ఆనంద్, గని అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్కే-7 గని మేనేజర్ సాయి ప్రసాద్, రక్షణ అధికారి రవి శంకర్, ఫిట్ ఇంజనీర్ ప్రవీణ్, అండర్ మేనేజర్లు రవీందర్, వెంకట రామ్, సంక్షేమ అధికారి శాంతన్, గని వెంటిలేషన్ ఆఫీసర్ జగదీశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజారోగ్యాన్ని పాలకులు పట్టించుకోవాలి

• కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఆరీఫ్



నవతెలంగాణ-లక్సెట్టిపేట్

మున్సిపాలిటీ ప్రజల ఆరోగ్యం గురించి పాలకులు పట్టించుకోవాలని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఆరిఫ్ డిమాండ్ చేశారు. పట్టణంలో పందులు, కుక్కలతో తరచుగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పందుల పెంపకందారులు బాధ్యతరాహిత్యంగా వ్యవహరిస్తుండటంతో పట్టణంలో పరిశుభ్రత లోపించిందన్నారు. అదే విధంగా వీధి కుక్కలకు చర్మం ఊడిపోయి, వింత వ్యాధులకు గురవుతున్నప్పటికీ మున్సిపల్ పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కుక్కలు ఇప్పటికే పలుమార్లు ప్రజలను కరిచి, తీవ్ర గాయాలు అయినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. అంతేకాకుండా పారిశుధ్య లోపంతో దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు ప్రబలుతున్నా పాలకులకు పట్టింపులేదన్నారు. దోమలు నశించడానికి ఫాగింగ్ చేయడం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తికొండ శ్రీధర్, మైనారిటీ పట్టణ అధ్యక్షుడు నవాబ్‌ఖాన్, నాయకులు పెట్టెం శ్రీనివాస్, లక్ష్మణ్‌గౌడ్, కిషన్‌గౌడ్, అమీర్, హాజీ, రవి, నరసింహచారి, కాంతయ్య, రాజు, నాగార్జున, చిన్నయ్య, మంజూర్ పాల్గొన్నారు.

ఘనంగా బాలేశ్వర ఆలయ జాతర

• వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రముఖులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పట్టణంలోని పెద్దవాగు ఒడ్డున గల బాలేశ్వర ఆలయంలో రెండు రోజులపాటు జరగనున్న జాతర నేపథ్యంలో శనివారం వేడుకలు అంబరాన్ని అంటాయి. పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ మండలాల నుండి భక్తులు పోటెత్తారు. శనివారం సాయంత్రం రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు పుర ప్రముఖులు నిర్వహించారు.

పాల్గొన్న ప్రముఖులు ప్రత్యేక పూజలు

బాలేశ్వరాలయంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు, బీఆర్ఎస్ నాయకులు కోవ సాయినాథ్, మాజీ ఎంపీపీ బాలేష్‌గౌడ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఎమ్మెల్యేను ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు సత్కరించారు. అనంతరం ఆలయంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంగ, రాపర్తి కార్తీక్ పాల్గొన్నారు.

బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ఆసిఫాబాద్ పెద్దవాగు సమీపంలోని బాలేశ్వర స్వామి ఆలయంలో రథోత్సవాన్ని పురస్కరించుకొని జాతరకు వచ్చే భక్తులకు బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి నాయకులు మంతెన రవీందర్ శర్మ వైరాగడే ప్రతాప్, వారణాసి శ్రీనివాసరావు, మసాడే పవన్ కుమార్, బల్వంత్ మహేష్, సాయితేజ పాల్గొన్నారు.

నేటి నుంచి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఎన్నికల ప్రక్రియ

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఎన్నికల ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభమవుతుందని ఆ సంఘం జిల్లా కన్వీనర్ ప్రభాకర్ స్వామి తెలిపారు. శనివారం స్థానిక సంఘ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం ఆదిలాబాద్ జిల్లా ఎన్నికలు ఫిబ్రవరి 5వ తేదిన నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నామినేషన్ ప్రక్రియ ఈ నెల29 ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. వివిధ బీసీ కులాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోటీ చేయడానికి అర్హులని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థిని ఒకరు ప్రతిపాదించగా మరొకరు బలపర్చాల్సి ఉంటుందన్నారు. వారు కూడా ఓటరుగా నమోదై ఉండాల్సి ఉంటుందని తెలిపారు. ఓటరు జాబితాను ఆదివారం ఉదయం 9 గంటలకు సంఘ భవనంలో ప్రదర్శిస్తామని తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ - వాంకిడి



మండల కేంద్రంలోని లక్ష్మీనగర్ వద్ద ద్విచక్ర వాహనం ఢీకొని సునిల్(45) మృతి చెందాడు. సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్ తెలిపిన వివరాల ప్రకారం..మండల కేంద్రానికి చెందిన సునిల్‌ను శుక్రవారం నవీన్ (టీఎస్20 1846) ద్విచక్ర వాహనంతో ఢీకొట్టాడు. దీంతో సునిల్ తలకు, కాళ్లకు గాయాలయ్యాయి. బంధువులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం మంచిర్యాలకు తరలించారు. చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందాడు. ఢీ కొట్టిన ద్విచక్ర వాహనదారుడు మండల కేంద్రానికి వ్యక్తిగా గుర్తించారు. మృతుడి బంధువు కిశోర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు వారు తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం, శారీరక దారుఢ్యం

- మంచిర్యాల కలెక్టర్ భారతిహోళికేరి



నవతెలంగాణ-మంచిర్యాల

క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం కలుగుతాయని జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన 2వ వార్షిక క్రీడా దినోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. తన చిన్నతనంలో ఖోఖో, వాలీబాల్ ఆటలు ఆడానని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలని, క్రీడలు విద్యార్థుల జీవితాలలో ప్రత్యేక పాత్ర పోషిస్తాయని తెలిపారు. విద్యలో ఏకాగ్రతను కలుగజేస్తాయని, శరీరంలోని అనేక రుగ్మతలను దూరం చేస్తాయని తెలిపారు. క్రీడలతో స్నేహబంధాలను పెంపొందుతాయన్నారు. ఆటలలో గెలుపు, ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తిని కలిగిస్తాయని, ఓటమి, విజయాన్ని నియంత్రించే మనోబలాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. క్రీడలతో విద్యార్థులలో బాధ్యతలు, గౌరవం, క్రమశిక్షణ అలవడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- నిర్మల్ కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ



నవతెలంగాణ-నిర్మల్

జిల్లాలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాల్లో గుర్తిస్తున్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులతో కంటివెలుగు కార్యక్రమం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. వైద్యాధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్‌లు సమన్వయంతో పని చేయాలన్నారు. కంటి వెలుగు శిబిరాల్లో నాణ్యమైన సేవలందించాలన్నారు. సేవలను నిరంతరం మెరుగుపర్చుకునేలా కృషి చేయాలని సూచించారు. కంటి వెలుగు టీమ్ అలసత్వం వహించకుండా బాధ్యతతో పని చేయాలన్నారు. ఈ నెల 19 నుండి 27 వరకు 9 రోజుల్లో 24,546 మందికి కంటిపరీక్షలు నిర్వహించామన్నారు. 4605 రీడింగ్ గ్లాసెస్, ఐడెంటిఫై ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ 4706 పంపిణీ చేశామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, డీఎంహెచ్ ధన్‌రాజ్, ప్రత్యేక అధికారులు, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

క్రీడా మైదానం కోసం రోడ్డెక్కిన యువజన సంఘాలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలో గతంలో ఉన్న క్రీడా మైదానాన్ని తిరిగి పునరుద్ధరించాలని లేదా కొత్తది ఏర్పాటు చేయాలని డిమాండ్‌తో యువజన సంఘాల నాయకులు శనివారం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఆవిర్భావం కంటే ముందు యువత క్రీడలు ఆడడానికి మైదానం ఉండేదన్నారు. జిల్లా ఆవిర్భావం సందర్భంగా క్రీడా మైదానాన్ని ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌కు కేటాయించారని, దీంతో యువత క్రీడలకు దూరం కావాల్సిన దుస్థితి దాపరించిందన్నారు. జిల్లా ఏర్పాటై ఐదు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కనీసం క్రీడా మైదానం ఏర్పాటు చేయడంలో నాయకులు దృష్టి సారించడం లేదని తెలిపారు. దీంతో యువత, విద్యార్థులు క్రీడలు మర్చిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం క్రీడా ప్రాంగణాల పేరుతో పల్లెల్లో ఏర్పాటు చేస్తున్నప్పటికీ జిల్లా కేంద్రంలో ఏర్పాటుకు నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. వెంటనే పాత క్రీడా మైదానాన్ని యువతకు అప్పగించాలని డిమాండ్ చేశారు.

జాబ్‌కార్డు ఉన్న వారందరికీ పని కల్పించాలి

సారంగాపూర్ :జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీలో పనులు కల్పించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీలో ప్రతి కూలి ఆధార్ నమోదు చేయాలని సూచించారు. హరితహారం కోసం నర్సరీలో మొక్కలను పెంచడం కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సరోజ, హెచ్‌ఆర్ మేనేజర్ సుధాకర్, ఏపీఓ లక్ష్మారెడ్డి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



నేడు 5 మెగా వాట్లు..రేపు మరో 10 మెగా వాట్లు

- ఎస్టీపీపీ జలాశయంపై ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ప్లాంట్ ప్రారంభం
- సింగరేణిలో కొత్త కోణం పరిచయమైంది : డైరెక్టర్ సత్యనారాయణ



నవతెలంగాణ-జైపూర్

దేశీయ టెక్నాలజీతో నీటిపై తేలియాడే సోలార్ పలకలను వినియోగిస్తూ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సింగరేణి సంస్థ శ్రీకారం చుట్టింది. పెగడపల్లి శివారు సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ జలాశయంపై ఏర్పాటు చేసిన 5మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను శనివారం సింగరేణి డైరెక్టర్(ఈఅండ్ఎం) సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇదే జలాశయంపై మరో 10 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. బొగ్గు ఉత్పత్తి, థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తితో పాటు నీటిపై తెలియాడే ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తితో సింగరేణిలో కొత్త కోణం పరిచయం చేసినట్లు డైరెక్టర్ సత్యతనారాయణ పేర్కొన్నారు. ఇప్పటి వరకు సింగరేణిలో సోలార్ విద్యుత్ సామర్థ్యం 224 మెగావాట్లకు చేరిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్లాంట్ నిర్మాణానికి కృషి చేసిన అధికారులు, ఉద్యోగులకు సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఇదే జలయాశంపై మరో మూడు నెలల్లో 10 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. రెండేండ్ల క్రితం సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించిన సింగరేణి మూడు దశల్లో 300 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుకు సీఎండీ శ్రీధర్ పనుల నిర్వహణకు రూపకల్పన చేశారు. మొదటి రెండు దశలో 219 మెగావాట్ల సామర్థ్యం గల 8 ప్లాంట్లు నిర్మించి ఉత్పత్తిని ప్రారంభించుకున్నారు. ఈ ప్లాంట్ల ద్వారా 540 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తూ సంస్థకు రూ.300 కోట్ల ఆదాయాన్ని ఆదా చేసుకుంది. మూడవ దశలో నిర్మించే మొత్తం 81 ప్లాంట్ల నిర్మాణానికి టెండర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తి చేసుకుంది. దీనిలో భాగంగా మొత్తం 15 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లను సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ ప్రాంగణంలో రెండు జలాశయాలపై నిర్మించాలని సంస్థ భావించింది. ఫ్లోంటింగ్ సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో అనుభవం కలిగిన గ్రీన్ ఎనర్జీ సిస్టమ్స్ సంస్థకు నిర్మాణపు బాధ్యతలు అప్పగించింది. ఈ కార్యక్రమంలో ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ శేషారావు, ఎస్టీపీపీ సీటీసీ సంజయ్‌కుమార్ సూర్, జీఎం సోలార్ జానకీరామ్, ఎస్టీపీపీ జీఎం సూర్యనారాయణరాజు, జీఎం(పర్చేజ్, ఎస్టీపీపీ) రాజశేఖర్‌రెడ్డి, డీజీఎం సీహెచ్ ప్రభాకర్ పాల్గొన్నారు.



శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన జీఎం సంజీవరెడ్డి



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి సేవా సమితి శ్రీరాంపూర్ ఏరియా ఆధ్వర్యంలో ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల రాత పరీక్షకు సంసిద్ధులవుతున్న అభ్యర్థులకు శిక్షణ శిబిరాన్ని శనివారం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల రాత పరీక్షకు సంసిద్ధులవుతున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. అభ్యర్థులందరూ ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలన్నారు. సింగరేణి సంస్థ అభ్యర్థులకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు రాత పరీక్షకు సంసిద్ధులను చేయడంలో ముందుంటుందని తెలిపారు. అందులో భాగంగా సృష్టి ఇనిస్టిట్యూట్‌లో ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. సింగరేణి ఆధ్వర్యంలో ప్రగతి స్టేడియంలో దేహదారుఢ్య పరీక్షల కొరకు శిక్షణ తీసుకున్న 197 మందికిగాను 146 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించి, రాత పరీక్షలకు శిక్షణ తీసుకోవడానికి రావడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. అభ్యర్థులందరూ సమయపాలన పాటించి తరగతులకు హాజరవుతూ, సంస్థ పుస్తకాలను, లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫ్యాకల్టీతో నిర్వహించే శిక్షణను సద్వినియోగపరుచుకొని వారు నిర్వహించే పరీక్షలలో ప్రతిభ కనబరిచి మెయిన్ పరీక్షలలో ఉత్తీర్ణులై ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం త్యాగరాజు, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు అబ్దుల్ ఖాదీర్, డీజీఎం(ప) పి.గోవిందరాజు, సీనియర్ పీఓ కాంతారావు, సృష్టి ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ అంబాల రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



నవతెలంగాణ-నిర్మల్

సానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రోడ్లపై మట్టిని తొలగించాలని అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే అన్నారు. శుక్రవారం కలెక్టర్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, పల్లె ప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడాప్రాంగణాలు, నర్సరీలు, శెగ్రిగేషన్ షెడ్స్‌పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన నర్సరీలలో, బృహత్ పల్లెప్రకృతి వనాలలో, హరితవనాలలో పిచ్చిమొక్కలు తొలగించి పరిశుభ్రంగా ఉంచి, మొక్కలు ఎండిపోకుండా నీరు పోయాలని ఆదేశించారు. నాటిన ప్రతి మొక్క సంరక్షించబడాలని, నిర్దేశించిన మొక్కలలో ఒక్క మొక్క కూడా తగ్గకుండా అన్ని మొక్కలు సంరక్షించబడాలన్నారు. పల్లెలన్నీ పచ్చదనంతో, పరిశుభ్రతతో కళకళ లాడుతూ కనిపించాలన్నారు. పంచాయతీ సెక్రెటరీలు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొక్కలు ఏపుగా పెరిగేలా వాటి పై శ్రద్ధ చూపాలన్నారు. శెగ్రిగేషన్ షెడ్‌ల ద్వారా తడి పొడి చెత్తను వేరుచేసి తడి చెత్తతో ఎరువులు తయారు చేయాలన్నారు. ప్రతి చోట ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ప్రతి రోజు పర్యవేక్షించాలని, పిల్లలు ఆడుకునేలా చూడాలన్నారు. ఉదయం, సాయంత్రం పిల్లలు ఆడుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో రోడ్లపై చెత్త, ప్లాస్టిక్ ఏదైన కనిపిస్తే ఉపేక్షించేదిలేదని, ముఖ్యంగా రోడ్లపై మట్టి లేకుండా శుభ్రంగా ఉంచాలన్నారు. సానిటేషన్ విషయంలో ఏ తేడా వచ్చినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంతకుముందు ఎన్నో సార్లు సమావేశాలు నిర్వహించినా సంబంధిత అధికారులలో మార్పు కనిపించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. సమావేశంలో జడ్పీ సీఈఓ సుధీర్, డీఆర్డీఓ విజయలక్ష్మి,, పంచాయతీ అధికారి శ్రీలత, ఎంపీడీవోలు, ఎంపీఈఓలు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో రైస్ మిల్



సారంగాపూర్ : రైతులకు అందుబాటులో ఉండే విధంగా రైస్ మిల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని స్వర్ణ గ్రామంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీ నరసింహ ఇండస్ట్రియల్ రైస్ మిల్‌ను ప్రారంభించి మాట్లాడారు. చుట్టు పక్కల గ్రామ రైతులకు రైస్ మిల్లు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రైతులు పండించిన ధాన్యం పట్టణాలకు తీసుకెళ్లకుండా దగ్గర్లోనే ఏర్పాటు చేసినందుకు యజమానులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, మాజీ డిసిసిబి ఛైర్మెన్ రాంకిషన్‌రెడ్డి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ నారాయణరెడ్డి, ఎఎంసి ఛైర్మన్ ఆశిత శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ మండల కన్వీనర్ మాధవరావు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ భవనానికి భూమిపూజ



తలమడుగు : మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ భవనానికి ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు శనివారం భూమి పూజ నిర్వహించారు. భవన నిర్మాణానికి మొదటగా రూ.5లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం నిర్మించడం అందరికీ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. భవనాన్ని నిర్మించుకొని సద్వినియోగపర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కళ్యాణం లక్ష్మిరాజేశ్వర్, జెడ్పిటిసి గోక గణేష్‌రెడ్డి, సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ చంటి, గ్రామస్తులు సంజీవరెడ్డి, వసంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు వెంకటేష్, కిరణ్ కుమార్, అబ్దుల్లా, పిఎసిఎస్ ఛైర్మన్, శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంఈఓ రమాకాంత్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అడక్వాసి విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఉపాధ్యాయ పదోన్నతుల్లో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ఇవ్వడంలో అడక్వాసి(సరిపడా కోటా) విధానాన్ని అమలు చేస్తున్నారని, దీనివల్ల ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, దాన్ని వెంటనే రద్దు చేయాలని గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గేడం జనార్ధన్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 3 ద్వారా డీఎస్సీ 2000 నుండి 2017 వరకు ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం ఏజెన్సీ గిరిజన అభ్యర్థులతో నియామకాలు, పదోన్నతులు చేపట్టడం జరిగిందని, ఇటీవల ప్రభుత్వం జిఓ 317 ద్వారా నూతన జిల్లాల కేటాయింపులో భాగంగా ఉపాధ్యాయులను ఏజెన్సీ ప్రాంతంతో సంబంధం లేకుండా కేటాయింపు చేశారని అన్నారు. అడక్వాసి విధానం వల్ల రిజర్వేషన్ కోటా కింద చూపిస్తున్న ఎస్సీ ఎస్టీ అభ్యర్థుల ఖాళీలను తదుపరి రోస్టర్ పాయింట్ ఉన్నప్పటికీ జనరల్‌గా పరిగణిస్తూ పదోన్నతులు కల్పిస్తున్నారని అన్నారు. దీనివల్ల ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని వెంటనే సవరించి గతంలో విధానాన్ని అమలు చేస్తూ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. లేదంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పుర్క మాణిక్‌రావు, తొడసం శ్రీనివాస్, సిడాం మధుకర్, కోట్నక్ జలపతిరావు, కుడ్మెత బాధిరావ్, కోట్నక్ రాజేందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

ఖానాపూర్ నియోజకవర్గానికి సాగునీరు అందించాలి

- సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీనివాస్ డిమాండ్

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో పంటలకు సాగునీరు ఇవ్వాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.శ్రీనివాస్ అన్నారు శనివారం ఖానాపూర్ పట్టణంలోని పీఆర్టీయూ భవనంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతూ డి.27, డి.28, కెనాల్స్, కొత్త సదర్మాట్ నుండి చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇవ్వాలని అన్నారు. కొత్త సదర్మాట్ నిర్మాణంతో, పాత ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారిందని, పాలకుల అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. వేలకోట్ల రూపాయలు సాగునీటికి కేటాయిస్తుంటే నీళ్లు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. నీళ్ల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. భవిష్యత్‌లో ఎమ్మెల్యే, మంత్రులు, అధికారులను కలిసి వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జె రాజు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సునారికారి రాజేష్, గోపి నర్సయ్య, బిఎస్పీ బన్సీలాల్, పీటర్, భూక్య సురేందర్, సీపీఐ భూక్య రమేష్, బీసీపీ రాష్ట్ర నాయకులు వెంకన్న, వైయస్సార్‌టీపీ లోకిని రాములు, అంబేద్కర్ సంఘం మండల, రాష్ట్ర నాయకులు అశోక్, స్వామి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు దుర్గం లింగన్న, నేతకాని సంఘం అధ్యక్షుడు దుల్లే వెంకటేష్, ఆర్ల రమేష్, రాజలింగం, లక్ష్మీ స్వరూప, మంచుకంటి లక్ష్మణ్ ఏఐకేఎంఎస్, దేవా భోజన్న, మెస్రం దాంబయి పాల్గొన్నారు.

కేసీఆర్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-ఖానాపూర్

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పేదింటి ఆడపడుచులకు వరంగా మారిందని అన్నారు. రైతుబంధు, కంటివెలుగు, పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు.

కాసిపేట-2 గనిపై మైసమ్మ విగ్రహ ప్రతిస్టాపన

నవతెలంగాణ-కాసిపేట

కాసిపేట-2 ఇంక్లైన్ గనిపై మైసమ్మ తల్లి(దుర్గా మాత) విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా హోమం నిర్వహించి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ కార్మికులు బాగుంటేనే సంస్థ బాగుంటుందని, కార్మికుల శ్రేయస్సు కోసం అమ్మవారి ప్రతిష్టించటం ఆనందంగా ఉందన్నారు. ఉద్యోగులు సుఖసంతోషాలతో ఉండాలని, అమ్మవారి దీవెనలతో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలన్నారు. అనంతరం సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ కాసిపేట-2 గనికి 20 ఏళ్ల లైఫ్ ఉందని, ఉద్యోగులు రక్షణతో లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. జీఎం చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ ఐక్యంగా సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. గనిలో ఉద్యోగులు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మందమర్రి ఏరియా జీఎం చింతల శ్రీనివాస్, ఏజెంట్ కుర్మ రాజేందర్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, ఎంపీపీ రొడ్డ లక్ష్మీ, జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రంరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, ఎంపీటీసీ కొండబత్తులు రాంచందర్, సర్పంచ్ రాంటెంకి శ్రీనివాస్, రైతు సమితి అధ్యక్షుడు దుర్గం పోశం, టీబీజీకేఎస్ ఫిట్ కార్యదర్శి కారుకూరి తిరుపతి, మాసు సుధాకర్, బైరి శంకర్, కొత్తపల్లి ఉదయ్ పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో అంతర్రాష్ట్ర చెడ్డీ గ్యాంగ్ బెడద

నవతెలంగాణ-లక్ష్మణచాంద

అంతర్ రాష్ట్ర చెడ్డీ గ్యాంగ్‌లు ఇటీవల ఉమ్మడి జిల్లాలో దొంగతనాలకు పాల్పడుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిర్మల్ జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఆదేశాలు జారీ చేసినట్లు మండల పోలీసులు పేర్కొంటున్నారు. పోలీస్ యంత్రంగం ప్రజలకు అవగాహన కలిపించాలని ఎస్పీ సూచించారు. గ్రామాల్లో గస్తీ బృందాలు ఏర్పాటు చేసుకొనేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

పరారీలో ఉన్న నిందితుడి అరెస్ట్

నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలో గత నెలలో డాక్టర్ లైన్స్‌లో గల నరేన్ ఫిజియోథెరఫి డాక్టర్‌పై షేక్ సఫియా, హతహుల్లాఖాన్, గుల్జార్ మార్కెట్‌కి చెందిన మహమ్మద్ సల్మాన్‌ఖాన్ మరికొందరు కలిసి రాడ్లతో దౌర్జన్యంగా కొట్టి హత్యాయత్నం చేశారు. ఈ కేసులో పరారీలో ఉన్న మహమ్మద్ సల్మాన్‌ఖాన్‌ను శనివారం పట్టణ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సదరు వ్యక్తి గతంలో సుమారు ఐదు కేసులలో నిందితుడుగా ఉన్నందుకు అతనిపై రౌడీషీట్ ఓపెన్ చేశామని సీఐ శ్రీనివాస్ తెలిపారు.